# గణేశ్ లడ్డూ @ రూ.29 లక్షలు..

- హైదరాబాద్‌లో రికార్డు ధర పలికిన మైహెూం భూజ లడ్డూ..
- వేలంపాట దక్కించుకున్న భద్రాద్రి జిల్లా ఇల్లందు కు చెందిన కొండపల్లి గణేష్

4



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 17 సెప్టెంబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## 2035 నాటికి 40 వేల మెగావాట్లు...

# గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం








ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

2035 నాటికి తెలంగాణ రాష్ట్రం 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్ లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్లో సోమవారం మిగతా 2లో..



## ఖైరతాబాద్ మహాగణపతికి ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

- కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలి-ఎంపీ రవిచంద్ర
- బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యం-ఎంపీ రవిచంద్ర
- తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి-ఎంపీ రవిచంద్ర
- గణేష్ ఉత్సవ కమిటీకి 1,08,000 రూపాయల చెక్కు అందించిన ఎంపీ

3

## డెంగ్యూ జ్వరంతో డిగ్రీ విద్యార్థిని వరప్రద మృతి

- విషాదంలో తూరుబాక గ్రామం

5





## తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు అందుకున్న చల్లా ప్రతిభారెడ్డి

4

## బురద రాజకీయాలు మానుకోండి

- బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ నేత పువ్వాళ్ళ హితవు

3

## 2035 నాటికి 40 వేల మెగావాట్లు...

# గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగవ ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనం, ఎగ్జిబిషన్ సందర్భంగా ఏర్పాటైన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో ఆర్థిక, సామాజిక శ్రేయస్సుకు రిలయబుల్ ఎనర్జీ పునాది లాంటిది అని పేర్కొన్నారు. భారత దేశం 500 గిగా వాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ డైనమిక్ ఆర్థిక వ్యవస్థ, ఐటీ, ఫార్మసిటికల్స్ తయారీ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలతో ఈ పరివర్తనకు తెలంగాణ ప్రభుత్వం నాయకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను సమతుల్యం చేయడం స్థిరత్వానికి ఒక నిబద్ధతగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ఇంటలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికల చుట్టూ అభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు. మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కల్పిస్తాయి అన్నారు. తెలంగాణలో సమృద్ధిగా ఉన్న వనరులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, టీఎస్ ఐ పాస్ వంటి వ్యాపార అనుకూల సంస్థలు గ్రీన్ పవర్ రంగాల్లో కంపెనీలు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయి అన్నారు. 300 రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో సుమారుగా 26.4 గిగావాట్ల సామర్థ్యం అంచనా వేస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలో బలంగా గాలులు వీచే మొదటి ఎనిమిది రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ ఉందన్నారు. 150 మీటర్ల వద్ద సుమారుగా 54 గిగావాట్ల గాలి సామర్థ్యం కలిగి ఉందన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ లలో పంప్ ఆపరేషన్లతో రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక్కడ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రిజర్వాయర్లు, పాడుబడిన గనులు మొదలైన వాటిని ఉపయోగించి నది మరియు నది వెలుపల పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టులను (psp) చేపట్టడానికి మరింత అవకాశం ఉందని వివరించారు. ఇతర గ్రీన్ పవర్ సంభావ్యతలో హైడ్రోజన్, జియో థర్మల్ ( సుమారు 1500 నుంచి 3,000 మెగావాట్లు) మినీ హైడల్ ( సుమారు 250 మెగావాట్లు) విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు.

తెలంగాణ రాష్ట్రం స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం చేపట్టిన గ్రీన్ పవర్ మిషన్ లక్ష్యం సాధించడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మాతో చేతులు కలపాలని ఆహ్వానిస్తున్నానని తెలిపారు. గ్రీన్ పవర్ తో భవిష్యత్తును బలంగా నిర్మిద్దాం, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే కాకుండా దేశం కోసం, యావత్ మానవాళి కోసం కూడా అని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్ కు రావాల్సిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ప్రధాని మోడీతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, గోవా, రాజస్థాన్ ముఖ్యమంత్రిల తో పాటు కేంద్ర గ్రీన్ పవర్ మంత్రి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లు ముషారఫ్, వరుణ్ రెడ్డి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో గణపతి నిమజ్జనం...

- పాల్గొన్న - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, కెరటం న్యూస్:** గణపతి నవరాత్రులు ముగిసిన అనంతరం జరిగే గణపతి నిమజ్జనం కార్యక్రమాల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. పాల్వంచ పట్టణం పరిధిలోని రాంనగర్ లో, తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో, శివనగర్లో సంతోష్ రెడ్డి (బబ్లు) ఆధ్వర్యంలో, పాత పాల్వంచలోని మైసమ్మతల్లి దేవాలయం ఆవరణలో బాలలచే నిర్వహించబడిన గణేషుల నిమజ్జన ఊరేగింపులో కొత్వాల పాల్గొన్నారు. నిర్వాహకులతో ఆడి, పాడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కొత్వాల శివనగర్ లో చింతూరు నుండి వచ్చిన గిరిజన సాంప్రదాయ తలపాగాను ధరించి వారితో ఆడారు. ఈ కార్యక్రమాల్లో లికాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, నిర్వాహకులు ఎన్. పి నాయుడు, మల్లేష్ నాయుడు, సంతోష్ రెడ్డి (బబ్లు), వంగా రమేష్, మనసం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, కరుకుల సతీష్, యమ్మన మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య కార్మికోద్యమమే సమస్యల పరిష్కారానికి శరణ్యం

- రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య కార్మికోద్యమాలే శరణ్యమని, ఆర్టీసీ కార్మికులు సంఘాల ఐక్యతే స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జరిగిన సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సంఘా లలో అనైక్యత లోపించిన నేపథ్యంలో అన్ని సంఘాలను ఐక్యం చేయడమే ధ్యేయంగా "ఐక్యత పోరాటం" నినాదంతో 1979 సెప్టెంబర్ 16 న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించి ందని అన్నారు.అనేక ఐక్య పోరాటాలలో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి పోరాడితేనే కార్మికుల సమస్యలు సాధించుకోవచ్చని,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం,లక్ష్యాలు సాధించిన విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్,ఎస్.రాము, బుడిగం శ్రీను,బి. నాగిరెడ్డి,సీనియర్ నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు,రంగా రామారావు, జే.వెంకటేశ్వర్లు, జి.ప్రభాకర్, వి.రామయ్య, బి.శంకర్,వాసు, ఎం.వెంకటేశ్వర్లు, డీ.కే.మూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బత్తినేనిని పరామర్శించిన తమ్మినేని...



**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్ ప్రతినిధి:** మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావును సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం పరామర్శించారు.బత్తినేని వెంకటేశ్వరరావు స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో తమ్మినేని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డాక్టర్ బత్తినేని రంగారావు,సీపీఎం నాయకులు యామిని ఉపేందర్,పల్లె శ్రీనివాసరావు,వట్టికోట నరేష్,నూతలపాటి వినోద్,ఇరుకులపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో ఎంపీ వద్దిరాజు సమావేశం



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రతో పాటు అసెంబ్లీ మాజీ స్పీకర్, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బాల్క సుమన్, గాదరి కిశోర్, పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపాల వద్ద దయాకర్‌రెడ్డి పూజలు



కూసుమంచి, కెరటం న్యూస్: కూసుమంచి మండలంలోని గురువాయిగూడెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి... అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో నేడు ప్రజాపాలన వేడుకలు

- ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటలకు, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉ టుందని తెలిపారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఖైరతాబాద్ మహాగణపతికి ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

- కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలి-ఎంపీ రవిచంద్ర
- బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యం-ఎంపీ రవిచంద్ర
- తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి-ఎంపీ రవిచంద్ర
- గణేష్ ఉత్సవ కమిటీకి 1,08,000 రూపాయల చెక్కు అందించిన ఎంపీ



వనం నాగయ్య, కెరటం న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు.కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, అన్నావదిన వద్దిరాజు కిషన్-శశిరేఖ, చెల్లెలు పద్మ తదితరులతో కలిసి సోమవారం సాయంత్రం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు గణేషుడికి కొబ్బరికాయలు కొట్టి హారతి పట్టి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.పూజారి వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.మహాగణపతి వద్ద తనను కలిసిన విలేఖరులతో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ పాడి పంటలతో వర్ధిల్లాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అభిలషించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి పదేళ్ల పాటు సుపరిపాలనను అందించిన మహానేత కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని మహాగణపతిని వేడుకున్నానన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని ధీమాగా చెప్పారు.ఖైరతాబాద్ గణనాథుని 70 అడుగుల విగ్రహం దేశంలోనే అతి పెద్దదన్నారు.గత 70 ఏండ్లుగా విగ్రహాన్ని నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్న కమిటీ సభ్యులను ఎంపీ రవిచంద్ర అభినందించారు.తనను కొన్నేళ్లుగా ఉత్సవాలకుఆహ్వానిస్తున్నందులకు కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు కమిటీ సభ్యులు మహేందర్ బాబు,చందూ, అశోక్ లకు 1,08,000 రూపాయల చెక్కును అందజేశారు.ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులు,తన సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్,కూసం శ్రీనివాస్ తదితరులతో కలిసి మహాగణపతి దర్శనానికి విచ్చేయగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల నగేష్ సాదర స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించారు.

# బురద రాజకీయాలు మానుకోండి

- బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ నేత పువ్వాళ్ళ హితవు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఖమ్మం నగరం 48వ డివిజన్ గణేష్ నగర్ కు చెందిన దోరేపల్లి కోటయ్య గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు కోటయ్య కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ తదితరులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రభుత్వం తరపునుండి ఆర్థిక సహాయం కూడా బ్యాంకులో జమ అయిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తెలిపారు కోటయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ప్రభుత్వం తరపున చెందాల్సిన లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వరద బాధితులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాధితులకు అండగా ఉన్నారని వారు తెలిపారు ప్రభుత్వం నుంచి సకాలంలో బాధితులందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గుండెపోటుతో చనిపోయిన కోటయ్య మరణాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు ప్రభుత్వం సకాలంలో స్పందించి అన్ని చర్యలు తీసుకుంటునా బీఆర్ఎస్ నేతలు మాత్రం గుడ్డిగా ఆరోపణ చేస్తూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు బాధితులకు అండగా నిలవాల్సిన రాజకీయ నేతలు భయభ్రాంతులకు గురి చేసే ప్రకటనలు చేయటం ఆందోళన కు గురి చేయటం దురదృష్ట పరిణామ క్రమం అని పేర్కొన్నారు బిఆర్ఎస్ నేతలు ఇకనైనా వరద బాధితులను ఇబ్బంది పెట్టే తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయటం మానుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఖమ్మం నగరం ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్... 48 డివిజన్ అధ్యక్షుడు బోజడ్ల సత్యనారాయణ సాయికిరణ్ రామకృష్ణ శివ ఉపేందర్ నవీన తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు అందుకున్న చల్లా ప్రతిభారెడ్డి

- **సామాజిక సేవకురాలికి పలువురు ప్రశంసలు**

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఖమ్మం నగరం ముస్తఫానగర్ కు చెందిన జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి సామాజిక సేవారంగంలో విశేష కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం లభించింది. సోమవారం విజయవాడలోని బాలోత్సవ భవన్ లో గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఉత్సవాల సందర్భంగా కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ న్యూఢిల్లీ వారి సహకారం తో తెలుగు వెలుగు సంస్థ చేపట్టిన తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు పురస్కారం



సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పోలోజి రాజ్ కుమార్, అద్దంకి నాగరాజు అధ్యక్షతన చందు సాంబశివరావు మాజీ ఇస్రో నాసా శాస్త్రవేత్త, కత్తి వెంకటేశ్వర్లు అధికార భాషా సంఘం సభ్యుడు ఆంధ్రప్రదేశ్ చేతుల మీదుగా చల్లా ప్రతిభా రెడ్డికి జాతీయ నంది అవార్డు పురస్కారాన్ని ప్రధానం చేశారు. తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు అందుకున్న సందర్భంగా చల్లా ప్రతిభా రెడ్డికి 18వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ముందు



ముందు ఇలాగే మరెన్నో సామాజిక సేవలు చేయాలని మరెన్నో అవార్డులు అందుకోవాలని అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా, రాష్ట్రాల అవార్డు గ్రహీతలు గుర్రం జాషువా కవి వారసురాలు అమృతపూర్ రేవతి, ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతాబాయి, మండలి లక్ష్మణ్ బాబు, శ్రీకృష్ణదేవరాయల విశ్వ విద్యాలయం మాజీ సభ్యులు కొండ్రు సుధాకర్ బాబు, తదితరులున్నారు.

## టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిర డిపో నందు ఘనంగా నిర్వహించారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆఫీస్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు తల్లపురెడ్డి చిన నర్సిరెడ్డి జెండా ఆవిష్కరించారు.రాష్ట్ర కార్యదర్శి జె. పద్మావతి మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ లేనప్పటి పరిస్థితులును వివరించారు. ఆర్టీసీ కార్మికులకు సమస్యలను వివరించడం లో వారి సమస్యలను పరిష్కరించడంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ పనితీరును వివరించారు. ఈ కార్యక్రమం డిపో అధ్యక్షులు గోపాలకృష్ణ అధ్యక్షత న జరిగినది. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పీజే రావు, టి పద్మావతి, ఇస్మాయిల్, సుందర్ రావు, నాగరాజు, కిషోర్ కుమార్, జీవన్, నాగు ల్ మీరా, జె. కోటేశ్వరరావు,కె వెంకట రెడ్డి, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ లడ్డూ @ రూ.29 లక్షలు..

- **హైదరాబాద్‌లో రికార్డు ధర పలికిన మైహోం భూజ లడ్డూ..**
- **వేలంపాట దక్కించుకున్న భద్రాద్రి జిల్లా ఇల్లందు కు చెందిన కొండపల్లి గణేష్**

**వనం నాగయ్య, కెరటం న్యూస్:**హైదరాబాద్ మాదాపూర్ లోని మైహోం భూజలో వినాయకుడి లడ్డూ రికార్డు ధర పలికింది. గణనాథుడి లడ్డూ వేలంపాటలో రూ. 29 లక్షలకు దక్కించుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయక



విగ్రహం వద్ద తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి పూజలు నిర్వహించి, చివరి రోజు జరిపిన లడ్డూ వేలం పాట హోరాహోరీగా సాగింది. వేలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన కొండపల్లి గణేష్ ఈ లడ్డూను దక్కించుకున్నారు. గణేష్ ఖమ్మం మరియు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పేరు గడించారు. హైదరాబాద్ చరిత్రలో మైహోం భూజ లడ్డూ అత్యంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన వేలం పాటల్లో ఇదే అత్యధిక ధర కావడం కూడా మరో విశేషం. వేలంలో గణనాథుడి లడ్డూని దక్కించుకున్న గణేష్ ను ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా కరపత్రాలు విడుదల

**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 16 దుమ్ముగూడెం:** సెప్టెంబర్ 17న కొత్తగూడెంలో జరిగే తెలంగాణ విద్రోహ దిన జిల్లా సదస్సుని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధి అడవిరామవరంలో కరపత్రాలను విడుదల చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అడవి రామవరం మండల కమిటీ సమావేశం సున్నం వీరభద్రం అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత రైతు సంఘం డివిజన్ కమిటీ.సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు భూస్వామ్య రాచరిక బానిసత్వం పై తిరగబడి భూమి ముక్తి కోసం వెట్టి సాకిరి నుంచి విముక్తి కోసం విరోచిత తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. నైజాం ప్రభు భూస్వాముల జమీందారీ రక్షకుడు జమీందార్లు వేల లక్షల ఎకరాలు కబ్జాదారుల గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ఆధిపత్యం చలాయించాడని ఫ్యూడల్ రాచరిక పడగ నీడలో ప్రజలు నరకం అనుభవించారని అన్నారు ఈ కార్యక్రమంలో నుప అర్జున్ రామచెట్టి కన్నయ్య ముదరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ప్రజలు మెచ్చిన నాయకుడు కామ్రేడ్ ఏచూరి

- **సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజే రమేష్**

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :** సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వలనప్రపంచ ప్రజలు ఎక్కువ మంది తెలుసుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారనీ, దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత ప్రజా ఉద్యమాలకి ఏచూరి మరణం తీరని లోటుని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ అన్నారు. స్థానిక చుంచుపల్లి మండల కేంద్రంలో బైపాస్ రోడ్ నందు ఏచూరి సంతాప ను నిర్వహించడం జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కెహెచ్ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏజె రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి



ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా కార్మిక వర్గ పోరాటాలకు బాసరగా నిలుస్తూ చట్టసభల్లో కార్మిక హక్కుల కోసం పని గంటల కోసం, కనీస వేతన ఒప్పందాలలో చట్టంలో ఉన్న లొసుగులను బహిర్గతం చేసి, కార్మికుల శ్రమను, గౌరవించి పనికి తగ్గ వేతన సవరణ చేయాలని పార్లమెంట్‌లో గొంతెత్తి చాటిన మహనీయుడు అని అన్నారు. కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు, ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో అంతా దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకగా రాజ్యసభలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కమిటీ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు ఎమ్మెస్ ప్రకాష్, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు , సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో శకుంతల జైన్ మృతి..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల పట్టణ నివాసి మహేందర్ జైన్ సోదరుడు విజయ్ కుమార్ జైన్ సతీమణి శకుంతల జైన్ అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మరణించారని గార్లకు సాయంత్రం 5 గంటల వరకు స్థానిక పట్టణ కేంద్రంలోని మహేందర్ జైన్ గృహానికి పార్థివ దేహాన్ని వాహనం ద్వారా తీసుకు వస్తారని, సాయంత్రం కీర్తిశేషులు శకుంతల జైన్ అంతిమయాత్ర కొనసాగుతుందని మహేందర్ జైన్ చరవాణి ద్వారా బంధు మిత్రులకు తెలిపారు.

## ఫారెస్ట్ అధికారులకు ఆర్ కొత్తగూడెం పోడు మహిళల మధ్య ఘర్షణ

- **మహిళల దాడితో స్పృహ తప్పిన బీట్ ఆఫీసర్ భద్రమ్మ**



**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 16 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం అటువైరేంజ్ పరిధి చర్ల మండలం ఆరె కొత్తగూడెం పోడు భూముల వ్యవహారంలో అటవీ శాఖ అధికారులకు ఆర్ కొత్తగూడెం పోడు భూముల మహిళలకు సోమవారం జరిగిన ఘర్షణలో దేవరపల్లి బీట్ ఆఫీసర్ భద్రమ్మ స్పృహ కోల్పోయింది. ప్రత్యక్ష అందించిన వివరాలు ప్రకారం దేవరపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధి ఆర కొత్తగూడెంలో కొందరు మహిళలు అడవిని పోడు నరికి సాగు చేసుకుంటున్నారు. కాగా ఇవి ఇటీవల నరికిన పోడు భూములని వీటికి పట్టాలు కూడా రాలేదని అటవీ అధికారులు నిర్ధారించి ఆ భూములను స్వాధీన పరుచుకునేందుకు అటవీ శాఖ అధికారులు ఎప్పుడు ఇవో సుజాత ఫారెస్ట్ రేంజ్ అధికారి కమల, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఖలీల్ ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్ స్టాఫ్ ఆ ప్రాంతంలో ట్రాంచ్ తవ్వేందుకు జెసిబి తో వెళ్లి ట్రంచ్ అవుతుండగా ఆ పోడు భూములు సాగు చేసుకుంటున్న మహిళలు ఆ ట్రంచి పనులను అడుక్కోవడానికి వచ్చారు దీంతో అటవీ శాఖ అధికారులకు వాగ్వాదం జరిగి తోపులాటకు దారి తీసింది ఈ తోపులాటలో బీట్ ఆఫీసర్ భద్రమ్మ పై మహిళలు దాడి చేయడంతో ఆమె అస్వస్థకు గురై కళ్ళు తిరిగి సంఘటన స్థలంలోనే నేలకొరిగింది దీంతోపాటు బీట్ ఆఫీసర్లు సింహాచలం జ్యోత్స్నసుస్మితాలను కూడా తోసివేగా సుస్మిత ట్రాంచ్‌లో పడిపోయింది. అయితే అటవీ శాఖ అధికారులకు స్థానిక మహిళలకు జరిగిన ఘర్షణ తోపులాటలు స్థానిక మహిళ కూడా స్పృహ కోల్పోయినట్లుగా తెలిసింది. ఇదిలా ఉండగా తోపులాటలో గాయపడి స్పృహ కోల్పోయిన బీట్ ఆఫీసర్ భద్రమను హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన కమల్ రాజ్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** బోనకల్ మండలం గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు మామ దశదిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మధిర పట్టణ మాజీ కౌన్సిలర్ తాండ్ర తిరుమలరావు సోదరుడు దశదిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల బీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# డెంగ్యూ జ్వరంతో డిగ్రీ విద్యార్థిని వరప్రద మృతి

- **విషాదంలో తూరుబాక గ్రామం**

**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 16 దుమ్ముగూడెం :** డెంగ్యూ జ్వరంతో దుమ్ముగూడెం మండలం తూరిబాక గ్రామానికి చెందిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మోతూ్కరి వరప్రద( 21 ) మరణించింది. వరప్రధ గత ఐదు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ ఉండగా తల్లిదండ్రులు స్థానిక గ్రామీణ వైద్యుని వద్దకు తీసుకువెళ్లి చూపించారు ఆమెను పరీక్షించిన గ్రామీణ వైద్యుడు బాగా జ్వరం ఉన్నదని గుర్తించి ఆయన ప్రస్తుత పరిస్థితులలో జ్వరాలు ప్రాణాంతకంగా మారాయని నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తీసుకువెళ్లాలని సూచించాడు. తల్లిదండ్రులు రెండు రోజులు పాటు జ్వరం మాత్రలు వేస్తూ జ్వరం తగ్గిపోతుందిలేని భావించి ఇంటి వద్దనే ఉంచారు. ఈ విషయం వరప్రదను వివాహం చేసుకోబోయే భద్రాచలం రాజుపేట కు చెందిన యువకునికి తెలిసి తాను హైదరాబాదులో పని చేస్తున్న ప్రాంతం నుండి హుటా హుటిన తూరుబాక చేరుకొని తల్లిదండ్రుల సహకారంతో వరప్రధను భద్రాచలంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో



చేర్పించి వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లమని డాక్టర్లు తెలపడంతో ప్రత్యేక అంబులెన్స్ పై శనివారం ఖమ్మం లో ఓ ప్రైవేటు హాస్పిటల్ కి తరలించారు. అక్కడ వెంటిలేషన్ పై ఉంచి చికిత్స అందిస్తుండగా ఆదివారం రాత్రి వరప్రద ఆరోగ్య పరిస్థితి మరింత విశ్రమించి మరణించింది. దీంతో నిరుపేద వరప్రద కుటుంబంలో తీవ్ర విషాదంలో మునిగిపోగా తూరిబాక గ్రామం లో విషాదం అలముకున్నాయి. మోతూ్కరి రాజశేఖర్ ఏసు మని దంపతుల ప్రథమ సంతానం వరప్రధ కాగా రెండో సంతానం వరప్రసాద్ జన్మించాడు. వరప్రదా తండ్రి రోజువారి తాపీ పని కూలికి వెళ్లి ఆ కుటుంబాన్ని పోషిస్తూ తన కూతురు గొప్పగా చదవాలని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదివిస్తున్నాడు. చదువులో చురుకుగా ఉషారుగా ఉండే తన గారాల కూతురు శ్రద్ధగా చదువుకొని మం చి ఉద్యోగం చేసి తమ కుటుంబానికి అండ గా నిరుస్తుందని కొండంత ఆశతో ఉన్న ఆ తల్లిదండ్రులకు ఇక తిరిగిరాని లోకాలానికి తమ కూతురు వెళ్ళిందని తెలియడంతో కన్నీరు మున్నీరై బోరుణ వినిపిస్తుంటే అక్కడ వెళ్లిన వారికి హృదయ విదారకమైన దృశ్యాలు పలువురు ను కంతడపెట్టించాయి. వరప్రదకు ఇటీవలే భద్రాచలం రాజుపేటకు చెందిన యువకుని తో వివాహ నిశ్చయం కూడా జరిగింది అంతా మంచిగా అనుకున్న ది అనుకున్నట్లు జరిగి ఉంటే రాబోవు డిసెంబర్ నెలలో జరిగేది. ఈ లోగానే జ్వరం రూపంలో మృత్యువు వరప్రధను కానరాని లోకానికి తీసుకువెళ్లింది. వరప్రద మరణం వార్త తెలుసుకున్న బంధువులు స్నేహితులు తాను చదువుతున్న కళాశాల విద్యార్థిని విద్యార్థులు తూరి బాకా చేరుకొని వరప్రదకు ఘనంగా నివాళులర్పించడంతోపాటు స్మశాన వాటిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించి తుది వీడ్కోలు పలికారు.

# సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే..

**జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్..**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** వెట్టి చాకిరీ, బానిసత్వం, నిజాం నవాబు నిరంకుశత్వం పై వీరోచితంగా పోరాడి ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలు చేసిన కమ్యూనిస్టు లే తెలంగాణ సాయుధ పోరాట నిజమైన వారసులు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో చింత ఎల్లయ్య అధ్యక్షతన సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం సర్కార్ మెడలు వంచాలని బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్దుంమొయినుద్దీన్,పుచ్చలపల్లి సుందరయ్య తదితర నాయకులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు అమరత్వం పొందాయని, 300 గ్రామాలకు నిజాం పాలన నుంచి విముక్తి లభించాయని అన్నారు. భూస్వాములు, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వక్రీకరిస్తోందని, హిందూ, ముస్లింల



మధ్య జరిగిన పోరాటంగా పేర్కొంటోందని అన్నారు.కులాలు, మతాలకు అతీతం గా దోపిడీ, వెట్టి చాకిరీ, నిజాం రజాకార్ల ఆగడాలను భరించలేక ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు లు గ్రామ, గ్రామాన ఉద్యమాలు చేశారని చరిత్ర చదివితే బిజెపి నాయకులకు తెలుస్తుందని చెప్పారు. సెప్టెంబరు 17 కమ్యూనిస్టు ల ఉక్కు పోరాటానికి తలొగ్గిన నిజాం నవాబు కేవలం మూడు రోజుల వ్యవధిలోనే అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తో ముందస్తుగా ఒప్పందం చేసుకొని ఇండియాన్ లో యూనియన్ విలీనం చేశారే తప్ప కేంద్రా బలగాలతో నిజాం సైన్యం పోరాడింది చరిత్ర లో ఎక్కడ ప్రసవించబడలేదనేది అక్షర సత్యం అన్నారు.ఓట్ల రాజకీయం చేస్తున్న బీజేపీని అన్నివర్గాల ప్రజలు మొదటి నుంచివ్యతిరేకిస్తున్నాయన్నారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత కమ్యూనిస్టులదేనని భావితరాలకు తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పోరాట పటిమ చరిత్రను అందించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, జి. రాజారావు,వి.పి వెంకటేశ్వర్లు,ఎ.సత్యవతి,ఎ.వీరాస్వామి,యం. నాగమణి, బి.ఉపేందర్ రెడ్డి, టి.రమా,సిహెచ్ .మౌనిక,జవ్వాజీ నరసింహారావు సార్,ఎ.రామకృష్ణ, కె.మహేశ్వరావు, బి.లోకేశ్వరావు, ఎస్.నాగరాజు, నవీన్, సర్వర్, రాజు, యం.వీరన్న తదితరులు ఉన్నారు.